5లో




## ఎస్ఎస్‌సి తర్వాత విద్యార్థులు ఉన్నత చదువులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం మే 16, 2026




రాబోయే బక్రీద్ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## అక్రమ రవాణాపై
# ప్రత్యేక నిఘా

**జగిత్యాల, అక్షిత బ్యూరో:** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు భద్రంగా కొనసాగేందుకు, పశువుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ మిగతా.. 2లో




## ఫుడ్ ప్రాసెసింగ్
# హబ్‌గా తెలంగాణ

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు రావాలి

-మంత్రి దామోదర్ రాజనర్సింహ

-కెజేఎస్ ఇండియా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్-2కు శంకుస్థాపన



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** రాష్ట్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శుక్రవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తోగర్ పల్లి గ్రామ శివారులో కేజేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఆహార రూపాంతర పరిశ్రమ-2కు శంకుస్థాపన చేశారు. రూ.650 కోట్ల వ్యయంతో 44 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1,500 మందికి, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు మంత్రులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో భారీ స్థాయిలో ఆహార రూపాంతర పరిశ్రమల కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార రూపాంతర రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో తెలంగాణ కూడా ఈ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా మిగతా.. 2లో

# పటిష్టంగా ధాన్యం కొనుగోలు

- పౌరసరఫరాల,రెవిన్యూ,పోలీస్, సహకార, డిఆర్డిఓ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ
- 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ
- కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, అక్షిత బ్యూరో:** జిల్లాలో ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ ప్రతిమసింగ్ స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేశామన్నారు.

# శిక్షణతో యువతకు ఉపాధి

- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** హైదరాబాద్ స్థాయిలోనే కరీంనగర్ జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని మిగతా.. 2లో

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి..

అడుగులు వేస్తోందన్నారు. జహీరాబాద్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని జాతీయ పెట్టుబడులు, తయారీ మండలాన్ని అతిపెద్ద పారిశ్రామిక మార్గంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ పారిశ్రామిక మార్గంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.




రాష్ట్ర యువతలో ఉన్న నైపుణ్యాలను వినియోగించి తెలంగాణను మరింత శక్తివంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతాలను గుర్తించి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేసే రాష్ట్రంగా నిలిచిందని, పాలు, పండ్లు, కూరగాయలు, పసుపు ఉత్పత్తులలో కూడా ముందంజలో ఉందన్నారు. ఈ ఉత్పత్తులకు విలువను పెంచే ఆహార రూపాంతర పరిశ్రమలు రైతులకు, యువతకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్ర కాలంలోనే పటాన్‌చెరు అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. అదే తరహాలో వెనుకబడిన ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్న కేజేఎస్ ఇండియా యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున స్థాపితమైతే స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మెదక్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి స్వర్గీయ పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్న సమయంలో చేపట్టిన పారిశ్రామిక ప్రోత్సాహక చర్యలే కారణమన్నారు. సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందేందుకు మరిన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా పోలీసు అధికారి పరితోష్ పంకజ్, టీజీఐఐసీ నిర్వహణాధికారి శశాంక్, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ చైర్మన్ గిరీష్ జైన్, నిర్వహణాధికారి సి.పి. రాంకా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

మొదటి పేజీ తరువాయి..

అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన రాయపట్నం, రాజారాం పల్లె, చిల్వకోడూర్ చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని , అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖ దేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు.ఎస్పి వెంట డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహరెడ్డి, ఎస్.ఐలు మహేష్, ఉదయ్ కుమార్, కృష్ణ సాగర్, మరియు సిబ్బంది ఉన్నారు.

# శిక్షణతో యువతకు ఉపాధి

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విద్యారంగానికి అవసరమైన మౌలిక వసతులు, వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ శిక్షణ కోసం యువత హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేలా జిల్లాలోనే ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని గ్రంథాలయ సంస్థ ద్వారా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో రూ.7 కోట్ల వ్యయంతో చేపట్టిన జిల్లా గ్రంథాలయానికి నూతన భవనం సిద్ధమైందని వెల్లడించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ చదువుకు మనిషి గౌరవాన్ని, ఆర్థిక స్థితిగతులను మార్చగల శక్తి ఉందని




అన్నారు. గ్రంథాలయం నాలెడ్జ్ హబ్‌లా పనిచేస్తోందని, విద్యార్థులు, నిరుద్యోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. తాను చదువుకునే రోజుల్లో నిత్యం పుస్తకాలు చదివేదాన్నని, వాటి ద్వారా ఎంతో జ్ఞానం పెరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. జిల్లా కలెక్టర్, మేయర్, సుడా చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కలిసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల సౌకర్యార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన 8 కూలర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్, స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అపర భగీరధుడు తుమ్మల నాగేశ్వరరావుకి పులిపాటి ఘన సత్కారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఖమ్మం పౌరసమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఖమ్మం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.

తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రజా జీవితంలో ప్రవేశించి 44 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని ప్రజాసేవలో నిరంతరం ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. పలుముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రుల నిర్మాణం ద్వారా విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కాలువల నిర్మాణం ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు. అలాగే గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం కల్పించి ప్రజల అవసరాలను తీర్చారని పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించి వారికి గూడు కల్పించారని వివరించారు. రోడ్లు రహదారులు ప్రభుత్వ భవనాల నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పునాది వేశారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో తుమ్మల కి ప్రత్యేక స్థానం ఉంటుందని కొనియాడారు. ఆయనను మచ్చలేని నాయకుడు అపర భగీరధుడుగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో పౌరసమితి నాయకులు పట్నాయక్ వెంకటేశ్వరరావు మాధవరావు శ్రీనివాస్ రావు, సతీష్ ఖాజా వెంకటేశ్వరరావు అనిల్




తదితరులు పాల్గొన్నారు.

చివరగా తుమ్మల నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.



# భద్రఖాళీ అమ్మవారి రథం నిర్మాణ పనులకు శ్రీకారం

### కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా భద్రఖాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రఖాళీ ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో





భాగంగా అమ్మవారి మాడవీధుల ద్వారా జరిగే విశేష సేవల కోసం నూతనంగా నిర్మిస్తున్న రథం పనులకు ఎమ్మెల్యే నాయిని కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు, పాలక మండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### పోలీస్ సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదు

### -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ చెక్ పోస్టుల్లో సిబ్బంది తప్పని సరిగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. గోవులతో పాటు మూగ జీవాల అక్రమ రవాణా నియంత్రణ చేసేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చెక్ పోస్టుల్లో సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్షపూర్ పోలీస్ చెక్‌పోస్ట్‌ను అకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీ భాగంగా ముందుగా పోలీస్ కమిషనర్ చెక్‌పోస్ట్ వద్ద ఎర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించడంతో పాటు, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపి ఈ చెక్‌పోస్ట్‌లో రికార్డుల నిర్వహణ, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని చెక్‌పోస్ట్‌లో సిబ్బంది కోసం



ఎయిర్‌కూలర్, మంచినీటి ఎర్పాట్లను పోలీస్ కమిషనర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చెక్‌పోస్ట్ సిబ్బంది పలు సూచనలు చేస్తూ పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా ఇక్కడ నియమించబడిన సిబ్బందిలో సగం మంది తనిఖీ నిర్వహించాలని, మరో సగం మంది విశ్రాంతి తీసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయాలని,కంటైనర్లను సైతం తనిఖీ చేయాల్సి వుంటుందని. విధి నిర్వహణలో చెక్‌పోస్ట్ సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ వెంట ఆత్మకూర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### క్యాతనపల్లి చైర్‌పర్సన్ డాక్టర్ గోడిశెల సంధ్యారాణి రాజారమేష్

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ గద్దరాగిడి 8వ వార్డులో కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ స్కూల్ ను క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిశెల సంధ్యారాణి రాజారమేష్ ఘనంగా ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ విద్యాసంస్థ ప్రారంభోత్సవం




ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉండే ఫీజు నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. విద్యను వ్యాపారంగా కాకుండా సేవాభావంతో అందించి, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఐఐటీ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణ



అందించడం అభినందనీయమని తెలిపారు. పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని, విద్యార్థుల్లో పోటీ తత్వం పెంపొందించే విధంగా పాఠశాలలు పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్‌పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధునిక తరగతి గదులు, మౌలిక సదుపాయాలను పరిశీలించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత శ్రీనివాస్, కౌన్సిలర్లు మినుగు ముని, భీమా మల్లేష్, బబ్బెర స్వర్ణలత, కృపా నందం, రంగారాజు, ప్రభాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్, చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్లు అలుగుల శ్రీలత సత్తయ్య, అనిల్ రావు, ఛైర్మన్ సీతారాం రెడ్డి, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు అజయ్ రెడ్డి, లక్ష్మణ్, ప్రిన్సిపాల్ స్వాతి ప్రియాంక, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# అనాధ కుటుంబానికి అండగా బిఆర్ఎస్ నాయకుని భరోసా

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

కొల్లాపూర్ నియోజకవర్గ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తల్లారి ఈశ్వరమ్మ (45) మృతి చెందారు. గత నాలుగు సంవత్సరాలు క్రితం ఇంటి పెద్ద దిక్కు అయినా తండ్రి తలారి భగవంతు మృతి చెందాడు వీరికి ముగ్గురు ఆడ కూతుర్లు ఓ బాబు ఉన్నారు. అన్ని తానై అలనా పాలన చూస్తున్న కన్నతల్లి తలారి ఈశ్వరమ్మ కూడా మృతి చెందడంతో ఆ కుటుంబం అనాధగా మిగిలిపోయింది. శుక్రవారం గ్రామ సర్పంచ్ శశికళ అమరేశ్వర్, బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్ ఆ కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా దశదిన ఖర్చుల నిమిత్తం రూ 5000 నగదు,50 కేజీల బియ్యం



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లూరు గ్రామ సర్పంచ్ శశికళ అమరేశ్వర్, గ్రామ ఉపసర్పంచ్ నక్క నిరంజన్ యాదవ్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నరేష్, నిరంజన్ నాయుడు, మూర్తి , మరికంటి శేఖర్, శివప్రసాద్ , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కుంటాలలో రూ.20 లక్షలతో పీహెచ్‌సీ భవనానికి భూమిపూజ

### 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో నిర్మాణ పనులకు శ్రీకారం

### - గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యమన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమన్న సర్పంచ్ జక్కుల గజేందర్

**నిర్మల్, అక్షిత బ్యూరో:** కుంటాల మండల కేంద్రంలో 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులకు పవార్ రామారావు పటేల్ భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కుంటాల మండల ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ పీహెచ్‌సీ భవనం కీలకంగా మారనుందని పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జక్కుల గజేందర్ మాట్లాడుతూ,



కుంటాల మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా పీహెచ్‌సీ భవన నిర్మాణం ఒక కీలక ముందడుగని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం అభినందనీయమని, ఈ భవనం పూర్తయితే మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల్ ప్రెసిడెంట్ అప్క గజ్జరం, ప్రజాప్రతినిధులు, రోడ్డు భవనాల శాఖ డి.ఈ సునీల్ కుమార్, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విమర్శలు



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించి, ఎన్నికలు ముగిసిన వెంటనే ఒక్కసారిగా ధరలను పెంచడం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఉదయం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నేపథ్యంలో ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని ధరలను నిలిపివేసి, ఎన్నికలు పూర్తయిన వెంటనే పెంపు చేపట్టడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు.

గతంలో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 140 డాలర్ల వరకు పెరిగినప్పటికీ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యమైనంతవరకు ధరలను నియంత్రించి ప్రజలపై అదనపు భారం పడకుండా చూసిందని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు అంతగా పెరగకపోయినా, కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో భారాన్ని ప్రజలపై మోపుతోందని ఆయన ఆరోపించారు. క్రూడ్ ఆయిల్ ధరల మార్పులను ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఆయిల్ కంపెనీలపై సరైన నియంత్రణ లేకపోవడం, ప్రజా ప్రయోజనాల కంటే ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడుతుందని, దీని వల్ల సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ధరల పెంపును పునఃసమీక్షించి, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాలు తగవని ఆయన స్పష్టం చేశారు. దేశాన్ని సమర్థవంతంగా నడిపించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# కలెక్టరేట్ ఎదురుగా ప్రమాదకర టర్నింగ్ వల్లే ప్రమాదం...

**ప్రమాద హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలి...**

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన దమగ్నాపూర్ వాసులను పరామర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఎదురుగా నిన్న జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తీవ్రవిచారం వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా





కేంద్రంలోని వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.డాక్టర్లను అడిగి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని,మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

కలెక్టరేట్ ఎదురుగా టర్నింగ్ డేంజర్‌గా ఉండటంతో ప్రమాదం జరిగిందన్నారు మాజీ ఎమ్మెల్యే.అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులు తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో గాయ పడిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మరణించిన బాలుడి కుటుంబానికి ఏకాగ్రేషియా ప్రకటించాలన్నారు.

# చిల్లపల్లి గ్రామంలో చోరీ ఘటన

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీడి.వి.శ్రీనివాసరావు**

**మెదక్ అక్షిత బ్యూరో:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్లల్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను అపహరించినట్లు బాధితులు తెలిపారు.



ఘటన విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరి శీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు పోలీసులు అండగా ఉంటారని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. చోరీ ఘటనపై క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి పహారాను మరింత పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కావున ప్రతి గ్రామంలో ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే శుభకార్యాలు లేదా ఇతర పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. వీలైతే వాటిని తమ వెంట తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకస్తులైన వ్యక్తుల వద్ద గాని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పెద్ద శంకరంపేట్ పోలీసులు, క్లూస్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వ్యవసాయ పొలాలలోకి వండు మట్టి తరలించండి

**- గ్రామ ఉపసర్పంచ్ కృష్ణయ్య**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పూడిక తీసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ కృష్ణయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కూలీలు తన వ్యవసాయ పొలాల్లోకి వండు మట్టి తరలించి. వ్యవసాయ దిగుబడి కి ఎంతో ఉపయోగపడుతుందని. చూసిచ్చారు . జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఉపాధి హామీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, వినోద్ కురుబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాశీడగారాలు

**కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** గ్రంథాలయాలు విజ్ఞాన భాశీడ గారాలు పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగా ఉపాది మార్గాలె కాకుండా జ్ఞాన వికాసంతో మధురానుభూతి ఆనందం పొందాడానికి ఉపయోగపడు





తుందని యువత పుస్తకాలు చదవడం తప్పని సరిగా అలవర్చుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ దినోత్సవము కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కామడే అనిల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు జిల్లా విద్యా శాఖా అధికారి లలితతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాశీడగారాలు అని అన్నారు గ్రంథాలయాలకు నేటి యువత తప్పనిసరిగా రావాలన్నారు గ్రంథాలయాలలో ఎన్నో నవలలు, చరిత్రకు సంబందించిన పుస్తకాలు గొప్ప వారి చరిత్రకు సంబందించిన పుస్తాకాలు గ్రంథాలయాలలో అందుబాటులో వుంటాయన్నారు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు చక్కని వేదిక అని అన్నారు గ్రంథాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా ఈ గ్రంథాలయములో సన్నద్ధమై ప్రబుత్వ ఉద్యోగాలు సాదించిన వారిని శాలువాలతో సన్మానం చేశారు కవులను సన్మానం చేశారు

ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు పాఠకులు, కవులు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానంలో యువత ఆదర్శం

**15 యూనిట్ల రక్తం యువత అందజేత...**

**రక్తదానం మరొకరికి ప్రాణదానం..**

నాగర్ కర్నూలు, అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంక్ కు శుక్రవారం నాడు నర్సింగ్ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు యువత 15 యూనిట్ల రక్తాన్ని అందించి ఆదర్శంగా నిలిచినట్లు ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం ఉండడంతో అధిక మొత్తం రక్తం యూనిట్లు అవసరం పడుతున్నాయని, ఆస్పత్రిలో నిత్యం జరిగే రక్తహీనత గల రోగులకు, గర్భవతులకు,డెలివరీ



సమయంలో,సాధారణ ఆపరేషన్ అవసర సమయంలో,ఆర్థోపెడిక్ ఆపరేషన్ సమయంలో రక్తదానం చేసిన వారి యొక్క రక్తాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత నాగర్ కర్నూల్ ప్రభుత్వ రక్త నిధికి ఈ ప్రాంత వాసులు రక్తం అందజేసి,రోగులకు ప్రాణ దానంగా సహాయపడాలని ఆమె సూచించారు.రక్తం అందజేసిన వారికి 90 రోజులలో యధావిధిగా రక్తం పునరుత్పత్తి జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.రక్తం కొరతగా ఉన్న దృష్ట్యా ఈ ప్రాంతవాసులు ప్రతిరోజు బ్లడ్ బ్యాంకులో ఉచితంగా రక్తదానం చేసి ధ్రువీకరణ పత్రం,రక్త పరీక్షల రిపోర్టులు పొందగలరని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆర్ఎంఒ డాక్టర్ ఏ రోహిత్ కుమార్,నర్సింగ్ అధికారులు కిరణ్, కే.రామాంజనేయులు, సాయినాథ్,హెడ్ నర్స్ రాధా, ల్యాబ్ టెక్నీషియన్లు బి రాజు వెంకట్,దత్తాత్రేయులు, సిబ్బంది రామకృష్ణ హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టీ.యాదగిరి నాగర్ కర్నూల్ యువత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపి

వరంగల్, అక్షిత బ్యూరో:

ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఎదు



ర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను పోలీస్ కమిషనర్ రైతులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుకోవడంతో, ధాన్యం తరలించేందుకుగా అవసరమైన లారీలు అందుబాటు లేక చాలా ఇబ్బందులకు గురౌవుతున్నట్లు రైతులు పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుక పోవడంతో స్పందించిన సిపి లారీల సమస్యను జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకపోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ రైతులకు బరోసానిచ్చారు.

పోలీస్ కమిషనర్ వెంట ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్, ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు పాల్గొన్నారు.






## ఎస్ఎస్‌సి తర్వాత విద్యార్థులు ఉన్నత చదువులపై

# స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా, మే 11 నుండి 17 వరకు విద్యా శాఖ ద్వారా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమతతో కలిసి ఎస్.ఎస్.సి లో ముగ్గురు ఇంటర్ లో ముగ్గురు, క్రీడలలో ముగ్గురు ఉత్తమ ఫలితాలు సాధించిన 9 మంది జిల్లా టాపర్లకు 10 వేల రూపాయల నగదు, మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేసి సన్మానించారు. అలాగే జిల్లా లో ఎస్.ఎస్.సి ఫలితాల్లో 100 శాతం పాస్ సాధించిన 57 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శాలువాతో సన్మానించి, ఆయా పాఠశాలలో యస్.యస్.సి లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమిష్టి కృషితో జిల్లాలో ఎస్ఎస్‌సి ఫలితాల్లో 92.70 శాతం ఉత్తీర్ణత సాధించ గలిగామని అన్నారు. జిల్లాలో ఉన్న 180 ప్రభుత్వ విద్యాలయాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, నూటికి నూరు శాతం ఫలితాలు నమోదు చేసిన 57 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సబ్జెక్టు ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకే ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎస్ఎస్‌సి తర్వాత విద్యార్థులు ఉన్నత చదువులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బాలికలు చదువు మధ్యలో ఆపకుండా ముందుకు సాగాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యా అవకాశాలపై విద్యాశాఖ ద్వారా మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ, విద్యార్థులు ఎస్. ఎస్.సి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషమని అన్నారు. విద్యార్థి జీవితంలో ఎస్.ఎస్.సి పరీక్షలు ముఖ్యమైన తొలి మెట్టని అన్నారు. ప్రతి విద్యార్థి ఎస్. ఎస్.సి తరువాత తప్పకుండా ఉన్నత చదువులు చదవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కూడా విద్యార్థుల చదువును ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన ఉన్నదని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ విద్య విజయోత్సవాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలో ఉన్న 180 పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల టాపర్లకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేసి సన్మానించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేపడుతున్న అనేక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.ఎం.ఓ డి . శ్రీనివాస్, జి.సి.డి.ఓ ఆశ ఖాద్రి,ఏడీ అనురాధ , వెంకట్రాములు, అన్ని మండలాల ఎంఈఓ లు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యాన్ని సహించం

**మిషన్ మోడ్‌లో ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**కొనుగోలు కేంద్రాల దగ్గర స్టాక్ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి.**

**కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమాకూర్చాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



మెదక్ అక్షిత బ్యూరో: జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను మిషన్ మోడ్ లో వేగవంతం జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులు, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ నగేష్ అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ , ఆర్డీవోలు,సివిల్ సప్లై,కోపరేటివ్,, తాసిల్దార్లు,ఎంపీడీవోలు పోలీస్, డి ఆర్ డి ఓ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమకూర్చాలన్నారు. వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగానిర్వహించాలని, ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిషన్ మోడ్ లో మిల్లులకు తరలించాలని, ధాన్యం దిగుమతుల విషయంలో మిల్లర్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులనుఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరా, హమాలీల ఏర్పాటు వంటి అంశాల్లో అలక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.

రైస్ మిల్లులు,గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరితగతిన చేపట్టాలని తెలిపారు.రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు.ఈ గూగుల్ మీట్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలి

**-గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి.**

**-అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక ఏర్పాటు చేయాలి**

**-పాపన్నపేట పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు.**



**మెదక్, అక్షిత బ్యూరో:** మెదక్ జిల్లా పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన రికార్డుల నిర్వహణ,పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు,స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.కేసుల దర్యాప్తులో వేగం పెంచి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాధితుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పహారా నిర్వహణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కోసం మొత్తం యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**కలెక్టర్ సహా అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యటనలు**



**మెదక్ అక్షిత బ్యూరో:** యువ నాయకుడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాలు, నిరంతర పర్యవేక్షణతో జిల్లా కలెక్టర్ సహా రెవెన్యూ, వ్యవసాయ,సాగునీటి శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యల పరిష్కారానికి విస్తృతంగా పర్యటిస్తున్నారు.

ఇన్నాళ్లు చల్లని గదులకే పరిమితమైన అధికారులు ఇప్పుడు గ్రామాలు,రైతు పొలాల్లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణమే స్పందించాలన్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టమైన ఆదేశాలతో మొత్తం పరిపాలనా యంత్రాంగం అప్రమత్తమైంది.జిల్లా కలెక్టర్ సైతం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతుల సమస్యలను నేరుగా పరిశీలించడం, సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యల పరిష్కారానికి వేగం పెంచుతున్నారు.ఎన్నడూ లేనివిధంగా అధికారులు రైతుల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకుని స్పందిస్తుండటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.మాటలు కాదు చేతల్లో చూపించే నాయకుడు”గా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రైతుల కోసం ఆయన చూపుతున్న చొరవ, అధికార యంత్రాంగాన్ని కదిలిస్తున్న తీరు ప్రజల్లో విశేష చర్చనీయాంశంగా మారింది.

నాయకుడు క్షేత్రస్థాయిలో ఉంటే,యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వస్తుంది.

# మద్దతు ధర పేరుతో రైతులను మరోసారి మోసం చేసిన మోడీ ప్రభుత్వం

**వరికి మద్దతు ధర 3250రూ. ప్రకటించి, స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలి**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**

ఎంఎస్పి పేరుతో భారత రైతాంగాన్ని మోడీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 2026 ఖరీఫ్ సీజన్ సంబంధించి కనీస మద్దతు ధరల్లో నామమాత్రపు పెంపును ప్రకటించడం ద్వారా బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి రైతంగాన్ని మోసం చేసిందని విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు, డీజిల్, పెట్రోల్,విద్యుత్,నీరు,లేబర్, ఆధునిక యంత్రాలు వంటి పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ముఖ్యంగా పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం దృష్ట్యా ప్రకటించిన ఈ పెంపు ఏమాత్రం సమంజసం కాదన్నారు. రైతులపై ఉన్న కపట ప్రేమ మరోసారి బట్టబయలు అయిందని సమగ్ర సాగు వ్యవసాయం జ2+ 50% కంటే కనీసం 50 శాతం అధికంగా ఎంఎస్పి అందించేలా స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని పదేపదే హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పుడు ప్రకటించిన కొత్త ఎంఎస్పి చాలా తక్కువగా ఉంది. వరి ధాన్యం ప్రస్తుతం కరీఫ్ కు పెంచింది.ఎ గ్రేడ్ 2461/-,బి గ్రేడ్ 2441/- రూ.ఉన్నది కానీ 3250/- కనీస మద్దతు ధర ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్నదానికి 800 రూపాయలు పెంచి ఇవ్వాలి అన్నారు. పెట్టిన పెట్టుబడిలో 50% కనీస మద్దతు ధర ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన వాటిని మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు కార్పొరేట్ల వ్యవసాయ వ్యాపార సంస్థలకు




అనుగుణంగా ఉన్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశం వ్యాప్త మరో మహా రైతు పోరాటం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు కందుల హనుమంతు, గాదె నరేందర్,వేముల సైదులు, మేడి ముకుంద తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నిజాంపేట ఎంపీడీవో రాజిరెడ్డి

**-రైతులకు గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలి**

**మెదక్ అక్షిత బ్యూరో:** మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిజాంపేట ఎంపీడీవో రాజిరెడ్డి సందర్శించడం జరిగింది.గన్నీల బ్యాగులు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించడం జరిగింది.వడ్లు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు భాజ చందు మనోహర్ రిషికేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వేసవిలో చేపల నష్టము వాటిల్లకుండా చేపల పట్టుబడి చేపలు పట్టునపుడు మత్స్యకారులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వరంగల్ జిల్లా కలెక్టర్ మత్స్య శాఖ అధికారులు తెలిపారు.

ఈ సంవత్సరము వేసవిలో తీవ్రంగా ఉన్న ఎండ ఉష్ణోగ్రతల వలన చేపలు మరణించే ప్రమాదం ఉందిగనుక అందుచేత చెరువులులో నీటి మట్టం ప్రకారంగా మత్స్యకారులచే వరంగల్ జిల్లా పరిధిలోని మొత్తము



13 మండలాలలో మత్స్యశాఖ ఆధీనములో గల 706 చెరువులకు గాను ఇప్పటి వరకు అనగా ఏప్రిల్ 1 వరకు 300 చెరువులో చేపలను పట్టటము జరిగినది. అలాగే మిగతా 200 చెరువులలో చేపలను 25.05.2026 లోగా, 206 చేరువులలో జూన్ నెలాఖరులోగా పూర్తీ చేయవలసినదిగా మత్స్యకారులను కోరారు.

చెరువులలో చేపలు పట్టుటకు గాను ఈ దిగువ సూచనల ప్రకారం చేపలు వేట పూర్తి చేయవలసినదిగా విజ్ఞప్తి. మత్స్యకారులు ఉదయం 5.00 గంటల నుండి 11.00 సమయంలో మాత్రమే చెరువులలో చేపలను పట్టవలెననీ, వేడి ఎక్కువ ఉన్న సమయంలో మత్స్యకారులు చేపలు పట్టకూడదు. మహిళా మత్స్యకారులు చల్లని ప్రదేశంలో చేపలను మార్కెటింగ్ చేయవలెను. మత్స్యకారులు చేపలు పట్టునప్పుడు తెల్లని వదులైన దుస్తులు ధరించవలెను, తలకు తలపాగా చుట్టుకొనవలెను. తెలుపు రంగు, లేత వర్ణముల కలిగిన కాటన్ వస్త్రాలను ధరించవలెను. చేపలు పట్టుబడి, మార్కెటింగ్ చేసేటప్పుడు మత్స్యకారులు నీరు తగినంత తాగవలెననీ అవసరమైతే ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవలెననీ, అనారోగ్య సమస్యలు కలిగి ఉన్న (బీపీ, షుఘర్) మత్స్యకారులు బాగా వేడి గాలులు వస్తున్న సందర్భంలో చేపల పట్టుబడికి వెళ్ళకూడదు. అత్యవసరమైతే చేపల పట్టుబడి సందర్భంగా ఎక్కువ సేపు ఎండకు ఉండకుండా మధ్య మధ్యలో చల్లటి ప్రదేశంలో విరామం తీసుకోవాలి. ఒక వేళ వడదెబ్బకు గురైన వారిని సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చే వరకు తడిగుడ్డలతో తుడుస్తు ఉండాలనీ జిల్లా కలెక్టర్ , ముఖ్య అధికారుల ద్వారా జారి చేయబడిన హెచ్చరికలను,జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలేననీ వడదెబ్బకు గురైనవారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితికి రాకుంటే దగ్గర లోని ఆరోగ్య కేంద్రానికి తరలించవలెననీ వరంగల్ జిల్లా మత్స్య శాఖ అధికారి,కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
శనివారం మే 16, 2026

# గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లు అందజేత

### -నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

**మెదక్ అక్షిత బ్యూరో:** చిలిప్‌చెడ్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 140 మంది గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను అందజేసి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.అనంతరం మండలానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.2,45,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.తదుపరి చిలిప్‌చెడ్ మండలం రామ్ దాస్‌గూడలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే తూప్రాన్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మాసాయిపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నీటి కాలువలో పడి మృతి చెందిన ఘటనపై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పోలీస్ క్రీడా పోటీలలో ఏసీపీ మాధవి అద్భుత ప్రతిభ

### జాతీయ స్థాయిలో కరీంనగర్ పోలీస్ కీర్తిని చాటిన హుజురాబాద్ ఏసీపీ మాధవి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అఖిల భారత పోలీస్ క్రీడా పోటీలలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఏసీపీ వి.మాధవి అద్భుత ప్రదర్శనతో రాణించి ఘన విజయం సాధించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పోటీని తట్టుకొని, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆమె ఏకంగా



నాలుగు పతకాలను కైవసం చేసుకుని రాష్ట్ర పోలీస్ శాఖకు, కరీంనగర్ కమిషనరేట్‌కు తీరని కీర్తిని తెచ్చిపెట్టారు.

టేబుల్ టెన్నిస్ విభాగంలో జి.ఓ. 50ం విభాగం మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి రజత పతకం సాధించారు. జి.ఓ. 40ం విభాగం మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో గట్టి పోటీనిచ్చి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు.ఎన్.జి.ఓ. విభాగం మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రాణించి కాంస్య పతకం సొంతం చేసుకున్నారు. బ్యాడ్మింటన్ విభాగం జి.ఓ. 50ం విభాగం మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అద్భుత ఆటతీరుతో కాంస్య పతకం సాధించారు. జాతీయ స్థాయిలో ఒకే క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి భిన్నమైన విభాగాల్లో నాలుగు పతకాలు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి ని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, సహచర పోలీస్ ఉన్నతాధికారులు ఘనంగా అభినందించారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటూనే, క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమకోర్చి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# భారత తొలి స్వదేశీ భారీ గ్యాస్ అటమైజర్ అభివృద్ధికి శ్రీకారం

### -ఐఐటీ హైదరాబాద్-డీఎంఆర్ఎల్-ఇన్నోమెట్ సంయుక్త భాగస్వామ్యం

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్, రక్షణ పరిశోధనా సంస్థకు చెందిన డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ, హైదరాబాద్‌కు చెందిన సంయుక్తంగా భారతదేశపు తొలి స్వదేశీ భారీ స్థాయి 100 కిలోల ఇనర్ట్ గ్యాస్ అటమైజర్ అభివృద్ధికి శ్రీకారం చుట్టాయి. ఇండిజినస్ డెవలప్‌మెంట్ ఆఫ్ లార్జ్ స్కేల్ (100 కేజీ) ఇనర్ట్ గ్యాస్ అటమైజర్' పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు డీఆర్‌డీవో ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ మద్దతుతో, వారణాసిలోని ఐఐటీ బీహెచ్‌యూలో ఉన్న డీఆర్‌డీవో-ఇండస్ట్రీ-అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిధులు సమకూరుస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా దేశంలోనే అత్యాధునిక పారిశ్రామిక స్థాయి గ్యాస్ అటమైజేషన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి, ఏరోస్పేస్, రక్షణ, ఇంధన అధునాతన తయారీ రంగాలకు అవసరమైన అధిక నాణ్యత గల గోళాకార లోహ మిశ్రమ పొడులను తయారు చేయనున్నారు. ఈ పొడులు అడిటివ్ తయారీ (3డీ ముద్రణ), హాట్ ఐసోస్టాటిక్ ప్రెస్సింగ్, రక్షణ ఉపరితల పూతలు, గ్యాస్ టర్బైన్ ఇంజిన్లు, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే సూపర్ అల్లాయ్ భాగాల తయారీలో కీలకంగా ఉపయోగపడ నున్నాయి. ఈ భాగస్వామ్య సంస్థలు గతంలో అభివృద్ధి చేసిన 10 కిలోల స్వదేశీ గ్యాస్ అటమైజర్ విజయానికి కొనసాగింపుగా, ఇప్పుడు భారీ స్థాయి 100 కిలోల సౌకర్యాన్ని అభివృద్ధి చేస్తున్నాయి. ఈ కేంద్రంలో ఏరోస్పేస్ రంగానికి అవసరమైన నికెల్ ఆధారిత సూపర్ అల్లాయ్‌లు, అణు మరియు తాప విద్యుత్ వ్యవస్థల కోసం ప్రత్యేక ఉక్కులు, రక్షణ పూతల కోసం కోబాల్ట్ ఆధారిత మిశ్రమాలు, నూతన తరం హై-ఎంట్రోపీ అల్లాయ్‌ల తయారీపై దృష్టి సారించను న్నారు. భారీ స్థాయి అటమైజర్ సౌకర్యాన్ని హైదరాబాద్‌లోని ఇన్నోమెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు పూర్తైన



అనంతరం ఐదు సంవత్సరాల పాటు ఈ సౌకర్యాన్ని డీఆర్‌డీవో, ఐఐటీ హైదరాబాద్ పరిశోధన కార్యకలాపాలకు అందుబాటులో ఉంచనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా జాతీయ ప్రయోగశాలలు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం మరింత బలపడు తుందని, దేశ రక్షణ, ఏరోస్పేస్, అధిక పనితీరు గల పదార్థాల తయారీ సామర్థ్యాలు గణనీయంగా పెరుగుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ మాట్లాడుతూ, అధునాతన పదార్థాలు, వ్యూహాత్మక తయారీ సాంకేతికతలలో స్వావ లంబన సాధించే భారతదేశ ప్రయాణంలో ఇది కీలక మైలురాయి. దేశ భవిష్యత్ తయారీ రంగానికి అవసరమైన సాంకేతికతల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం గర్వకారణం అని తెలిపారు. ఇన్నోమెట్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, స్వదేశీ గ్యాస్ అటమైజర్ అభివృద్ధి కార్యక్రమంలో పరిశ్రమ భాగస్వామిగా అవకాశం కల్పించిన ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ బీహెచ్‌యూ, డీఆర్‌డీవో మరియు డీఎంఆర్ఎల్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

# పెద్దకొత్తపల్లి జాతీయ రహదారిపై రైతుల వరి ధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ధర్నా

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం దేవుల్ తిరుమలాపూర్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ పెద్దకొత్తపల్లి అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై శుక్రవారం రైతులు ధర్నా చేశారు. ధర్నా స్థలానికి తహసిల్దార్ శ్రీనివాసులు చేరుకొని జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్‌తో మాట్లాడారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దు కొద్దిగా కాలయాపన జరిగిన ఆలస్యమైన రైతులు పండించిన ప్రతి గింజనుకుంటామని హామీ ఇచ్చారు దీంతో రైతులు ఆందోళన విరమించారు.



# ధాన్యం లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరుగొద్దు

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో:**

జిల్లాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ,లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శుక్రవారం పోచంపల్లి మండలం జాలూరు గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా





కలెక్టర్ పరిశీలించి ఈ సందర్భంగా ధాన్యం కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులను, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు ప్రారంభించి ఎన్ని రోజులు అయ్యిందని, ఇప్పటి వరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో ఎంత ధాన్యం నిల్వ ఉన్నాయని ఆరా తీశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు కొనసాగించాలని సూచించారు. రోజుకు ఎన్ని లారీల ధాన్యం లోడింగ్ చేసి పంపుతున్నారని అడిగి తెలుసుకున్నారు.లారీలు సరిపడా ఉన్నాయా అని ఆరా తీశారు.లారీలు తక్కువగా రావడం వల్ల కాంటా ప్రక్రియలో ఏమైనా ఆలస్యం జరుగుతుందా అని అడిగి తెలుసు కున్నారు.

రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చిన తర్వాత ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈరోజు నుంచే ప్రతిరోజూ కనీసం 8 నుంచి 10 లారీలు లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. అందుకు అను గుణంగా ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం వెంటనే అన్‌లోడ్ అయ్యేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీలో బుక్స్ ఎగ్జిబిషన్, ఉచిత హెల్త్ క్యాంప్

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 5వ రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బుక్స్ ఎగ్జిబిషన్, ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్, విలేజ్ అడాప్షన్ అవగాహన కార్యక్రమం మరియు రక్తదాన శిబిరం వంటి విభిన్న కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. విద్యార్థుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, సామాజిక బాధ్యత మరియు సేవాభావాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి



కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానుకూలంగా చికిత్స పొందవచ్చని సూచించారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక స్థిరత్వం, విద్యలో ఏకాగ్రత, జీవితంలో విజయాలు సాధించగలమని పేర్కొన్నారు. రక్తదానం మహత్తర మానవతా సేవ అని, ఒక యూనిట్ రక్తం అనేక ప్రాణాలను కాపాడగల శక్తి కలిగి ఉందని గుర్తుచేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువతీ యువకుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయాలని, భయం లేకుండా స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అలాగే బుక్స్ ఎగ్జిబిషన్, విలేజ్ అడాప్షన్, హెల్త్ చెకప్ క్యాంప్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జ్ఞానం, సేవాభావం మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలం ఉద్యోగ లక్ష్యంతో కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు.




పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి గౌరవ ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆరోగ్యం, సామాజిక సేవ, నైతిక విలువలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. పాఠ్యాంశాలతో పాటు ఆరోగ్యం, సామాజిక సేవ, నైతిక విలువలు, గ్రామీణ అభివృద్ధి దిశగా విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. బుక్స్ ఎగ్జిబిషన్ ద్వారా పఠన అలవాటు పెంపొందుతుందని, హెల్త్ చెకప్ క్యాంప్ ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం లభిస్తుందని తెలిపారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొంటూ విద్యార్థుల భాగస్వామ్యాన్ని అభినందించారు. గ్రామీణ అభివృద్ధి కోసం చేపట్టిన విలేజ్ అడాప్షన్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డా. కే. ప్రవీణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చుకుల రాజేశ్వర్ రెడ్డి

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు శుక్రవారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిలకర నాగలక్ష్మి/ బక్కయ్య ,గడ్డం శిరీష/ రామస్వామి,బుసనమోని



శైలజ /శేఖర్, మర్యాద ప్రణీత/సురేందర్ ,సంగిశెట్టి గీత/యాదయ్య, ఒక్కొక్కరికి1 లక్ష 116ల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ జీలకర శిరీష ఈశ్వర్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గ్రంథాలయ జ్ఞానోత్సవం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల సందర్భంగా ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మం కళాశాల గ్రంథాలయంలో మన గ్రంథాలయ జ్ఞానోత్సవం కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు, కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్




తెలంగాణ ప్రభుత్వం వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడం అలాగే గ్రంథాలయ ఆధునీకరణ మరియు పరిశుభ్రత గ్రంథాలయ వినియోగాన్ని విస్తరించడం పై అవగాహన కల్పించడం అనే ముఖ్య ఉద్దేశ్యాలతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ కవి విమర్శకులు కళాశాల పూర్వ అధ్యాపకులు సీతారాం కొండపల్లి శేషు ప్రసాద్ మోదుగు వేలాద్రి అతిథులుగా హాజరైనారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా విభిన్న అంశాలపై పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే, యూపిఎస్సి ఎస్ఎస్సి తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను విద్యార్థులకు పరిచయం చేశారు. కళాశాల పూర్వ త్రైమాసిక మ్యాగజైన్ "స్పందన", 1962 నుండి 2011 వరకు గల వాటిని ప్రదర్శించారు.

పుస్తక విరాళం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మం, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పూర్వ విద్యార్థులు మరియు ఇతరులు తమ వద్ద ఉన్న పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఆర్థికంగా పుస్తకాలు కొనుగోలు చేయలేని విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ గారు పేర్కొన్న "బుక్స్ ఖతీవ ఫర్ యూస్ " అనే గ్రంథాలయ శాస్త్ర ప్రాథమిక సూత్రాన్ని ఈ కార్యక్రమం ద్వారా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. పూర్వ అధ్యాపకులు కవి సీతారాం పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ రావు బోటనీ అధ్యాపకురాలు సురేపల్లి ఇంద్రాణి పుస్తకాలను పుస్తక విరాళానికి అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏఎల్.ఎం శాస్త్రి శ్రీ సిహెచ్ శ్రీనివాస్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సునంద కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ పి. విజయ్ కుమార్ లైబ్రరీ కమిటీ మెంబర్స్ డాక్టర్ బి వీరబ్రహ్మం డాక్టర్ జి వీరన్న కే రవికుమార్ కే మధు డాక్టర్ కే కార్తీక్ స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ బి శ్రీనివాస్ డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు అధ్యాపకులు కళాశాల సిబ్బంది విద్యార్థులు పూర్వ విద్యార్థులు పత్రికా విలేకరులు లైబ్రరీ స్టాఫ్ నెంబర్స్ వెంకటలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# మిల్లులలో ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదు

### -జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** మిల్లులో దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువ మంది హమాలీలను సమకూర్చుకుని షిఫ్ట్ లా వారిగా దిగుమతి



వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.

శుక్రవారం దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలోని లలిత పరమేశ్వర ఇండస్ట్రీస్, అక్బర్ పేట- భుం పల్లి మండలం మోతే గ్రామంలో భారతి ఇండస్ట్రీస్, మంజునాథ ఇండస్ట్రీస్, దౌల్తాబాద్ మండలం ముత్యం పేట గ్రామంలోని స్వాతి ఇండస్ట్రీస్, రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోనీ శివ సాయి బాలాజీ ఇండస్ట్రీస్ లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలంటే లారీలు ట్రాక్టర్ లలో మిల్లులకు పంపించిన ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం చేయకుండా వెనువెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు.

దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ లా వారిగా పని చేయించాలని ఆదేశించారు.

గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని రైతులకు సూచించారు.

ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు వేగంగా దిగుమతి చెయ్యాలని ఆదేశించారు.

వచ్చే ఖరీఫ్ లో సన్న వడ్లను పండించాలని, సన్న వడ్లకు బోనస్ తో పాటు మన జిల్లాలో పండించిన బియ్యం జిల్లాలోని ప్రజలకు సరిపోతుందని సూచించారు. రేషన్ షాప్ లలో సన్న బియ్యం సరిపోక వేరే జిల్లాల నుండి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు.

కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.